
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 242 | ఆదివారం 22 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-






# ఆర్డీటీకి అండగా కదం

# తొక్కిన క్రికెటర్లు



- అనంతలో ఆర్డీటీకి అండగా నిలుదాం క్రికెటర్ల భారీ ర్యాలీ
- కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలి
- ఆర్డీటీ అండగా పోరాటం మరింత ఉధృతం చేస్తాం
- మచ్చా రామలింగారెడ్డి
- అనంతపురం జిల్లా లో సీనియర్ క్రికెటర్ల ర్యాలీ

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధిఅనంతపురం జూన్ 22:**

అనంతపురం జిల్లా అనంతపురం పట్టణంలో అనంతపురం జిల్లా క్రికెటర్ల ఆధ్వర్యంలో గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ - మిగతా2లో










## 'వ్యవసాయం దండగన్న చంద్రబాబు..

## రైతులకు ఏం మేలు చేస్తాడు?



- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- చంద్రబాబు చెప్పేటివి బూటకపు మాటలు
- ఎన్నిసార్లు చంద్రబాబు సీఎం అయిన రైతులను పట్టించుకున్నది లేదు
- ప్రజలను భయభ్రాంతులకు ఈ ప్రభుత్వం గురిచేస్తోంది



## పంచాయతీ కార్యదర్శులను

## క్రమబద్దీకరించండి

- మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి
- నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది.
- బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది
- ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు.

# యోగాంధ్ర గిన్నిస్ రికార్డు

- స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు
- విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది.
- యోగా ప్రజలను మరోసారి ఏకం చేసింది: ప్రధాని మోదీ
- రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమిది: చంద్రబాబు





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

విశాఖ వేదికగా జరిగిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీనిపై ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. యోగా ప్రజలను మరోసారి ఏకం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలనే ఉద్యమాన్ని బలోపేతం చేసినందుకు ఏపీ ప్రజలను అభినందించారు. విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం.. చాలా మందిని ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రేరేపిస్తుందని అన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమిది: చంద్రబాబు

ఒక లక్ష్యం కోసం ఐక్యంగా ఉన్నప్పుడు మనం ఏం సాధించగలమో తెలిపేందుకు గిన్నిస్ రికార్డు ఒక నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ యోగా డే నిర్వహణ ద్వారా ఏపీ సాధించిన ప్రపంచ రికార్డు.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి విజయమన్నారు. ఈ అద్భుత ఘనతను - మిగతా3లో

# 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా మోదీ లక్ష్యం

- ప్రపంచంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉండాలి
- వాటి ద్వారా వచ్చే ఫలితాలను సమాజంలో అన్ని వర్గాల వారికి అందించడమే ప్రధాన ఉద్దేశం
- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నారని ఏపీ బీజేపీ అధ్యక్షురా లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం విజయవాడలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దగ్గుబాటి పురందేశ్వరి, పాతూరి నాగభూషణం, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉండాలని, వాటి ద్వారా వచ్చే ఫలితాలను సమాజంలో అన్ని వర్గాల వారికి అందించడమే ప్రధాన ఉద్దేశమని, అందరికీ సంక్షేమం, దేశం అభివృద్ధి సాధించడమే వికసిత్ భారత్ లక్ష్యమని ఆమె అన్నారు. రైతులు, యువత, మహిళలను అభివృద్ధి పథంలో నడపాలని, యువతకు వివిధ రూపాల్లో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయూతను ఇస్తున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలు - మిగతా3లో

# ఆర్డీటీకి అండగా కదం తొక్కిన క్రికెటర్లు





-మొదటిపేజీ తరువాయి

ట్రస్ట్ ఆర్డిటికీ మద్దతుగా పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు ఆర్డిటి కోసం కదం తొక్కారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి యువ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు మాజీ రంజీ క్రీడాకారులు ప్రస్తుత రంజీ క్రీడాకారులు మహిళా క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఆర్డిటి అంటూ నినాదాలు చేస్తూ అనంతపురం నగరాన్ని హోరెత్తించారు జిల్లా క్రికెటర్ల ర్యాలీ అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద సభ అనంతరం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెటర్ల సభలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆర్డిటికీ అన్ని విధాలుగా క్రికెటర్లందరు తోడుగా ఉంటామని వారి సేవలు జిల్లాలో కొనసాగాలని డిమాండ్ చేశారు మాజీ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో గత 50 సంవత్సరాలు పైగా ఆర్డిటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిందని ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్డిటికీ అండగా ఉంటూ జిల్లాలో ఆర్డీటీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేసినందుకు మచ్చా రామలింగారెడ్డి సభాధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు రాబోవు రోజుల్లో మరిన్ని ర్యాలీలు సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తారని ఆర్డిటి జిల్లాలో పని చేసేంతవరకు మా క్రికెటర్లు పోరాటం కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అందరూ సహకరించాలని మచ్చా కోరారు ఐపీఎల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కోగటం విజయభాస్కర్ రెడ్డి డిప్యూటీ మేయర్, భీమలింగారెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, షాబుద్దీన్, ప్రసాద్ రెడ్డి, రంజి క్రికెటర్లు సురేష్ లు మాట్లాడారు కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు మాజీ సెక్రటరీ శ్రీనివాసులు, కమలాకర్ నాయుడు, సీతారామారావు రవీంద్రనాథ్ చంద్రమోహన్ రెడ్డి మాజీ రంజీ క్రికెటర్లు ఫయాజ్, షాషావలి, మురళి, సర్దార్, సాగర్, విజయ్ రాజు, దాదా కలందర్, సాదిక్ తదితర క్రికెటర్లు పాల్గొన్నారు. ర్యాలీ కి ముందు ప్రస్తుతం సీనియర్ ఆడుతున్న రంజి క్రికెటర్లు వినయ్ కుమార్, మచ్చా దత్త రెడ్డి, వీరారెడ్డి దీపక్ ర్యాలీ ముందు భాగంలో ఉంటూ ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వరకు పాల్గొని యువ క్రికెటర్లకు స్ఫూర్తినింపారు ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీ ఆదివారం ఉదయం క్లాక్ టవర్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమైంది సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు కొనసాగింది జిల్లా కార్యదర్శి భీమలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీని నిర్వహించి ఆర్డీటీకి అండగా జిల్లాలోని క్రికెటర్లు నిల్వడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి బాబాదాదు మస్తాన్ శర్మస్ వాలి, నరేష్ మహిళా క్రికెటర్లు, రాధిక, లత, గౌసియా, ధనలక్ష్మి, మంజుల క్రికెట్ కోచ్ లు తదితరులు పాల్గొన్నారు

# 'వ్యవసాయం దండగన్న చంద్రబాబు..
# రైతులకు ఏం మేలు చేస్తాడు?



**చిత్తూరు జిల్లా:** వ్యవసాయం దండగన్న చంద్రబాబు రైతులకు ఏం మేలుచేస్తాడంటూ.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పుంగనూరులో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కోట్ల రూపాయలు చిత్తూరు జిల్లాలో టమోటా రైతులు నష్టపోయారన్నారు. తోతాపురి మామిడి కాయలు కిలో 2,3 రూపాయలు ధరలు ఉంటే రైతులు ఎలా బతకాలి? చంద్రబాబు చెప్పేటివి బూటకపు మాటలు" అంటూ మండిపడ్డారు. "ఎన్నిసార్లు చంద్రబాబు సీఎం అయిన రైతులను పట్టించుకున్నది లేదు. వ్యవసాయం దండగ అని స్వయనా ఒక సీఎంగా ఉంటూ ఆయన మాట్లాడారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే రైతులకు గిట్టుబాటు ధరలు ఎక్కడ వస్తాయి?. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం చాలా బాధాకరం. మన రాష్ట్రంలో దాదాపు 75 శాతం రైతులు వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నారు. రైతులకు ప్రభుత్వం చేదోడు వాదోడుగా నిలవాల్సిందిపోయి అందరి రైతుల ఉసురుతీస్తున్నారు" అని పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు. "రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు వైఎస్ జగన్ వెళ్తుంటే.. వైఎస్సార్‌సీపీ నాయకులను వేధిస్తూ కేసులు పెడుతున్నారు. ప్రజలను భయబ్రాంతులకు ఈ ప్రభుత్వం గురిచేస్తోంది. మా ప్రభుత్వంలో రైతుల నుంచి టమోటా కొని రైతులను అదుకున్నాం. గతంలో రైతులు క్రాప్ హాలిడే అని పెట్టారు. ఇక నాలుగు సంవత్సరాలు రైతులు ఈ ప్రభుత్వంలో సెలవులో ఉండాల్సిందే. రైతులకు చేయూత ఇచ్చే ప్రభుత్వం కాదు ఇది. గిట్టుబాటు ధరలు లేకుండా రైతులు అవస్థలు పడుతుంటే చంద్రబాబు పట్టించుకోవడం లేదు" అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిప్పులు చెరిగారు.

# పాపం కన్నా...



సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణకు వచ్చే ఎన్నికలలో సత్తెనపల్లి నియోజకవర్గం సీటు దక్కుతుందా? లేదా? అన్న చర్చ జరుగుతుంది. ఇప్పటికే టీడీపీ నాయకత్వం ఆయనను దూరం పెట్టి మరీ వచ్చే ఎన్నికలకు ఆయనకు సత్తెనపల్లి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చేందుకు కూడా సిద్ధపడకపోవచ్చుంటున్నారు. అందుకు అనేక కారణాలున్నాయని చెబుతున్నారు. కన్నా లక్ష్మీనారాయణ వయసు రీత్యానే కాకుండా ఇక జనంలో పెద్దగా తిరగలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం టీడీపీలో అంతా యువత మంత్రమే ప్రధానంగా వినిపిస్తుంది. ముఖ్యంగా టీడీపీకి పట్టున్న గుంటూరు జిల్లాలో టీడీపీ హైకమాండ్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా అది నిజంగా వారికి వరంగానే చెప్పాలి. సీనియర్ నేతగా, కాపు సామాజికవర్గంగా కన్నా లక్ష్మీనారాయణకు తిరుగులేదు. ఎందుకంటే ఒకప్పుడు కాపు సామాజికవర్గానికి కన్నాయే బ్రాండ్ అంబాసిడర్. అయితే జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత అదికూడా పోయింది. కాపు నేత అంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ మాత్రమే ఆ సామాజికవర్గానికి కనపడుతున్నారు. ఇక జిల్లా కూడా కన్నా లక్ష్మీనారాయణకు ఇబ్బంది కరంగా మారింది. కమ్మ సామాజికవర్గం నేతలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రధానంగా టీడీపీలో ఉంటే జిల్లా పార్టీపై కూడా పట్టు చిక్కే అవకాశం లేదు. ఎందుకంటే సీనియర్ నేతలు ఎందరో ఈ జిల్లాల్లో పసుపు పార్టీలో ఉండటంతో పాటు వారి మాట చెల్లుబాటు అవుతుంది తప్పకన్నామాటను ఎవరూ ఖాతరు చేయరు. రాయపాటి సాంబశివరావు వంటి బలమైన నేతలనే వయసు ప్రభావంతో ఆయనను పార్టీ పక్కన పెట్టేసిన విషయాన్ని కొందరు గుర్తుచేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన కన్నా లక్ష్మీనారాయణ తర్వాత ఆ పదవీకాలం పూర్తికావడంతో పాటు తనకు రాజకీయ పదవులు ఏవీ దక్కవన్న నిర్ణయానికి వచ్చిన కన్నా 2024 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పటి క్యాలిక్యులేషన్స్ ప్రకారం కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి నియోజకవర్గం టిక్కెట్ ను పార్టీ ఇచ్చింది. గెలిచిన తర్వాత మంత్రి పదవి ఆశించినా, ఆయనకు దక్కకపోవడానికి అనేక కారణాలున్నాయి. సామాజికవర్గంతో పాటు జిల్లాలో అప్పటికే కీలక నేతలకు మంత్రి పదవులు దక్కడంతో కన్నా ఆశలు గల్లంతయ్యారు.... ఇకవచ్చే ఎన్నికల నాటికి కన్నా స్థానంలో కోడెల శివరాం పేరును ఖరారు చేసే అవకాశాలున్నాయని పార్టీ లో పెద్ద టాక్ నడుస్తుంది. ఎందుకంటే గుంటూరుజిల్లాలోకమ్మ సామాజికవర్గంలో కోడెల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కేసిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తుంది. కోడెల శివప్రసాద్ కు పల్నాడుజిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆయన చనిపోయిన తర్వాత కుటుంబాన్ని చేరదీయకపోవడంపై కమ్మ సామాజికవర్గంలో అగ్రస్థానం లో ఉన్న వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంతో వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి టిక్కెట్ ను కోడెల శివరాంకు టిక్కెట్ ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగి సంఖ్య పెరిగినా కూడా టీడీపీ వచ్చే ఎన్నికల్లో యువతకే ప్రాధాన్యత ఇవ్వాలన్న లక్ష్యంతో ఉందని,అందువల్ల కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి కూడా దూరం అవుతుందన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. మరి కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ భవిష్యత్ ఎలా ఉంటుందన్నది చూడాలి

## 2047 నాటికి వికసిత్ భారత్ సాధించేలా మోదీ లక్ష్యం..

-మొదటిపేజీ తరువాయి

అమలు చేస్తున్నారన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యాపారాలు పెట్టుకునే అవకాశం కల్పించారని, డ్రోన్‌ల కొనుగోలుకు పది లక్షలు ఉంటే.. అందులో ఎనిమిది లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, రెండు లక్షలతో వ్యవసాయానికి ఈ డ్రోన్‌లు వాడుకోవచ్చునని ఆమె అన్నారు.

**రైతులకు ప్రతి ఏడాది రూ. 6వేలు..**

రైతుల కోసం ప్రతియేడాది రూ. 6 వేలు కేంద్రం ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అదనంగా డబ్బులు ఇస్తోందని పురందేశ్వరి అన్నారు. ఫసల్ భీమా యోజన ద్వారా రైతులకు సహకారం అందిస్తోందని, రైతు సుభిక్షంగా ఉంటే.. దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. బీసీ కమిషన్‌కు చట్ట బద్దత ఇచ్చి, బీసీ కులాలకు అండగా నిలిచారన్నారు. ఎస్సీ కులాల వారి సంక్షేమం కోసం అనేక పథకాలు ద్వారా సబ్సిడీ రుణాలు ఇస్తోందని, బీజేపీ అంటే ఎస్సీలకు వ్యతిరేకం అని విపక్షాలు ప్రచారం చేశాయని.. అయినా ప్రజలు మోదీ సమర్థవంతమైన పాలనను నమ్మారని అన్నారు. అంబేద్కర్‌ను గౌరవించిన ఏకైక పార్టీ, ఆయన ఆశయాలను అమలు చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని పురందేశ్వరి పేర్కొన్నారు.

**అంబేద్కర్ పేరుతో కాంగ్రెస్ రాజకీయం..**

వాజ్‌పేయి హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చారని, ఆయన నడయాడిన నేల, నివాసం ఉన్న ప్రదేశాలను బీజేపీ ప్రభుత్వం పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసిందని పురందేశ్వరి అన్నారు. కాంగ్రెస్ అంబేద్కర్ పేరు చెప్పి రాజకీయం చేసిందని.. అంబేద్కర్ కోసం అసలు కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ జమానా నుంచి కాంగ్రెస్ వాళ్లు అంబేద్కర్‌ను అవమానిస్తూనే వచ్చారని.. 'అంబేద్కర్ రాజ్యాంగం వల్లే నేను ప్రధాని అయ్యానని' మోదీ గర్వంగా చెప్పుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని 22 సార్లు సవరించినా.. అది ప్రజల కోసమేనని చెప్పారు. ప్రభుత్వాలను కూలదోయడానికి, వాక్ స్వాతంత్ర్యం హరించడానికి రాజ్యాంగాన్ని మార్చలేదని, ఎస్సీ మోర్చా సమావేశం ద్వారా ఈ పరిణామాలను తాము ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. యోగా డే సందర్భంగా రెండు గిన్నిస్ రికార్డులు ఏపీకి దక్కడం ఆనందంగా ఉందన్నారు. 23వ తేదీన శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా నివాళులు అర్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ దివస్‌తో పాటు, తల్లి పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమం చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమ్మేళనాలు చేపట్టి ప్రజలకు అన్ని విషయాలు వివరిస్తామని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు.

## యోగాంధ్ర గిన్నిస్ రికార్డు..

-మొదటిపేజీ తరువాయి

సాధ్యం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఉత్సాహం, అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. యోగాంధ్ర ప్రపంచరికార్డులో భాగస్వాములైన అందరినీ సీఎం అభినందించారు.

## పేరంట్స్‌ను వదిలేసిన వారికి బుద్ధిచెప్పిన ఆర్డీఓ

**కడప :** ఆస్తులు చేతికి వచ్చే వరకు అమ్మానాన్న ఆస్తులు చేతికి వచ్చిన తర్వాత మూసలోళు చేతకాని వాళ్లు అయిపోతున్నారు. వృద్ధాప్యంలో వారిని సరిగా చూసుకోవాల్సిన బిడ్డలు పట్టించుకోని ఘటనలు చాలా చూశాం. అలాంటి బిడ్డలకు గట్టిగా బుద్ధి చెప్పారు జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ. ఆస్తులు ఉన్నా లేకపోయినా కన్నవాళ్లను చూసుకోవడం పిల్లల బాధ్యత అని చెప్పుకొచ్చారామె. ప్రొద్దుటూరుకు చెందిన మాలేపాటి మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు ఏదో చిన్న వ్యాపారం చేసి డబ్బులు కూడబెట్టారు. ఐదుగురు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారు. వయోభారంతో వ్యాపారం సాగడం లేదు. దీంతో దాన్ని ఆపేశారు. తమను సాకుతారన్న ఆశతో రంగయ్యగారి సత్రంవీధిలో ఉన్న ఇంటిని ఏడాది క్రితం పిల్లలకు రాసి ఇచ్చేశారు. ఈ మేరకు గిఫ్ట్ డీడ్ రాసి ఉంచారు. ఆస్తి తమ చేతికి రావడంతో కుమార్తెలు తమ నిజస్వరూపం చూపించారు. తమ పేరు మీద ఆస్తి వచ్చేసరికి తల్లిదండ్రులను పట్టించుకోవడం మానేశారు. తిండి కూడా పెట్టడం లేదు. వాళ్ల అనారోగ్య సమస్యలకు మందులు కూడా ఇవ్వకుండా హింసించారు. వేరే గత్యంతరం లేకపోవడంతో ఆ ముసలిదంపతులు స్వచ్ఛంద సంస్థలు, ఇరుగుపొరుగువారి సహాయంపై ఆధారపడ్డారు. వాళ్లు వేస్తే తినడం లేదంటే పస్తులు ఉంటున్నారు. ఇలా ఎన్నిరోజులు ఇబ్బంది పడటమో అర్థం కాకపోవడంతో ఆ దంపతులు ఇద్దరూ కొన్ని రోజుల క్రితం వృద్ధాశ్రమంలో చేరారు. అక్కడ చేరిన తర్వాత పిల్లలు పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. కనీసం ఎలా ఉన్నారనే ధ్యాస కూడ లేకుండాపోయింది. ఎన్ని రకాలుగా విషయానని చేరవేసినా బిడ్డల ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో కొందరి సలహా మేరకు ఉన్నతాధికారులను ఆశ్రయించారు మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు. స్థానికంగా ఉన్న అధికారులతో మాట్లాడి విషయాన్ని ఆర్డీవోకు చేరవేశారు. మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు విషాద గాథను విన్న ఆర్డీవో సాయిశ్రీ వెంటనే స్పందించారు. ఈ దంపతులతోపాటు వారి కుమార్తెలకు నోటీసులు జారీ చేశారు. అయినా వాళ్లు రాలేదు. ఫిబ్రవరి 22,మార్చి 12, 29, ఏప్రిల్ 19వ తేదీల్లో విచారణ జరిపారు. ఏ విచారణకి కూడా ఐదుగురు కుమార్తెల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా రాలేదు. మోహన్‌రావు, గౌరమ్మ దంపతులపై తమ బిడ్డలకు ఏ మాత్రం ప్రేమ ఉందో తెలుసుకున్నారు అర్డీవో. వాళ్లను సరిగా చూసుకున్న ఆధారాలు కూడా లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కుమార్తెలకు ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. తిరిగి ఆ ఇల్లు మోహన్‌రావు, గౌరమ్మ దంపతులకు దక్కేలా ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఆ పత్రాలను ఆ వృద్ధ దంపతులకు ఇచ్చారు.

## ఐదు ఆలయాలకు కల్తీ నెయ్యి...

**తిరుమల :** తిరుమలలోలడ్డు వివాదం ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. తిరుమల లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందన్న అనుమానాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో నెయ్యిలో జంతు కొవ్వు కలిపారు అన్న ఆరోపణలు వచ్చాయి... దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సంయుక్తంగా ఏర్పాటైన ఈ బృందం విచారణను ప్రారంభించింది. అయితే ఈ దర్యాప్తులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాఖండ్ కు చెందిన బోలె బాబా డెయిరీ అక్రమాలు బయటపడ్డాయి. తిరుపతిలోని ఓ చిన్న డెయిరీ ద్వారా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఒక్క తిరుమలకే కాదు శ్రీకాళహస్తి, కాణిపాకం, విజయవాడ దుర్గమ్మ, శ్రీశైలం, ద్వారకా తిరుమల వంటి దేవాలయాలకు కూడా ఈ కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తాజాగా తేలింది. తిరుపతిలోని డైరీకి కమిషన్లు చెల్లించి.. ఆ కంపెనీ పేరుతో కల్తీ నెయ్యిని దేవాలయాలకు పంపినట్లు తేలిందని సమాచారం.కేవలం టీటీడీకి మాత్రమే కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు అంతా భావించారు. కానీ ఇప్పుడు ఇతర దేవాలయాలకు సైతం సరఫరా జరిగినట్లు గుర్తించడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నెల్లూరు ఏసీబీ కోర్టులో భోలే బాబా డైరీ జనరల్ మేనేజర్ హరి మోహన్ రానా మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణ చేపట్టగా ఏపీపీ వాదనలు వినిపించారు. హరి మోహన్ ఈ ఎపిసోడ్ లో సూత్రధారి అని.. బయటకు వస్తే సాక్షాధారాలు మాయం చేస్తారని.. సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఏపీపీ వాదించారు. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి బెయిల్ పిటిషన్ తిరస్కరించారు. ఈ సందర్భంగా నే కేవలం తిరుమల కే కాదు.. అన్ని దేవాలయాలకు సరఫరా చేసిన నెయ్యి కల్తీ జరిగిందని తెలుస్తుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.తిరుమలలో వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు బయటపెట్టారు. అటు తరువాత ఈ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ ఇరుకున పడింది. దీంతో ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం పై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో అత్యున్నత న్యాయస్థానం సిబిఐ అధికారి నేతృత్వంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. గత కొద్ది రోజులుగా ఈ బృందం తిరుమలను వేదికగా చేసుకుని దర్యాప్తు చేస్తూ వస్తోంది. ఈ దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు నివేదించే అవకాశం ఉంది. అయితే కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

# అమరావతిని మెడికల్ హబ్ చేయాలన్నదే లక్ష్యం





**ఎంపీ కేశినేని శివనాథ్**
**" ఆరోగ్య "యూరాలజీ అండ్ గైనకాలజీ సెంటర్ హాస్పటల్ ప్రారంభంలి**
**ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్ హాజరు**

**అంకుశం ప్రతినిధి విజయవాడ జూన్ 22:** రాజధాని అమరావతి ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తయారు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం. విజయవాడకు మరిన్ని హాస్పటల్స్ రావాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ సూర్యారావు పేట ప్రకాశం రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ ఎన్. సుబ్బారావు సెంటర్ ఫర్ కార్డియాక్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కామినేని శ్రీనివాస్, కేర్ హాస్పటల్ ఎం.డి పద్మశ్రీ డాక్టర్.బి.సోమరాజుతో కలిసి ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నగరంలో డాక్టర్ ఎన్. సుబ్బారావు గొప్ప పేరున్న వైద్యులు అని, ఆయన పేరుమీద హాస్పిటల్ ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి లక్ష్యాల మేరకు విజయవాడ ను మెడికల్ హబ్ గా మార్చుకునేందుకు , యువ వైద్యులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే వైద్య సేవలు ప్రారంభించేందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. డాక్టర్ మురళీకృష్ణ తన కుటుంబంలోని వైద్యులతో కలిసి వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన మోడల్ టెక్నాలజీతో నగరంలోనే హాస్పిటల్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడ లో డాక్టర్ ఎన్. సుబ్బారావు హాస్పిటల్ అంటే ఒక ల్యాండ్ మార్క్ అని చెప్పుకొచ్చారు. అలాంటి హాస్పిటల్ కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా వారి మూడవ జనరేషన్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సర్వీస్ తరహాలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని అభిప్రాయపడ్డారు.

డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ తమ హాస్పటల్లో యురాలజీ సమస్యలతో పాటు, గుండె జబ్బులకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎపి, తెలంగాణ యురాలజీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.వి.రవికుమార్, చెన్నై యురాలజీ అండ్ రోబోటిక్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ అనంతకృష్ణన్ శివరామన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో ఆగష్టు 3 న బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**చట్ట సభ లలో బిసి లకు 44% శాతం రిజర్వేషన్ల సాధనకు మద్దతూ ఇవ్వండి.**
**బహుజన బిడ్డలకు డా. పోతుల నాగరాజు పిలుపు.**




**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 22:** దేశంలో స్వాతంత్రము తరువాత మొదటి సారి కులాల వారీగా జనాభా లెక్కలు చేపట్టాలని కేంద్రం తీసుకోన్న నిర్ణయంను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి స్వాగతీస్తూ ఈ డిమాండ్ సాధన కోసం గళం విప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇందులో భాగస్వామ్యం వహించిన రాజకీయ పార్టీల అధ్యక్షులను, బహుజన వర్గాల కు చెందిన ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు , ప్రజా సంఘాల, కుల సంఘాల, మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలిపే కార్యక్రమంను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టాలని నిర్ణయం తీసుకొని ఈ కార్యక్రమం కు ఇతర ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులను మద్దతు ఇవ్వాలని, రిజర్వేషన్ వర్గాలకు చెందిన ప్రతి బిడ్డ ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని పిలుపు నిస్తూ, ఈ సందర్భంగా డా. పోతుల నాగరాజు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వకు ఈ డిమాండ్ లను 56% శాతం ఉన్న BC లకు చట్ట సభ లలోనూ, విద్యా, ఉద్యోగాలలోనూ, స్థానిక సంస్థ లలోనూ 44% శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని, ఈ డిమాండ్ సాధన కోసం బహుజన ప్రజాప్రతి నిధులు తమ వేదిక లలో గళం విప్పాలని విజ్ఞప్తి చేస్తూ, దళిత, గిరిజన రిజర్వేషన్ జనాభా నిష్పత్తి ప్రకారం పెంచాలని, ప్రయివేట్, కార్పొరేట్ రంగాలలో రిజర్వేషన్ అమలు కు రాజకీయ పార్టలు, మీడియా, బహుజన ప్రజాప్రతి నిధులు కృషి చేయాలని విన్నపం చేస్తున్నారు. ఆగష్టు 3 న జరిగే బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంను విజవంతం చేయాలని సమావేశలో పాల్గొన్న ప్రతినిధులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో నాయకులు శేషపాణి, న్యాయ వాది పుల్లయ్య, శివ కృష్ణ, నాయకులు రాష్ట్ర అధ్యక్షులు. డా. ఆర్. నారాయణ నాయక్, జాతీయ కన్వీనర్ జి. నాగభూషణ. జిల్లా అధ్యక్షులు రమేష్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, యూనివర్సిటీల కన్వీనర్ చింతన్న, రాష్ట్ర నాయకులు శ్రీరాములు,ఉమా శంకర్, లక్ష్మి నారాయణ, నాగరాజు, ఓబిలేసు, శ్రీనివాసులు, వరప్రసాద్, రాఘవేంద్ర,మహేష్ నాయక్,హాకీమ్, రాయలసీమ కన్వీనర్ నాగభూషణ, రైతు సంఘ నాయకులు కృష్ణ, రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రమేష్ యాదవ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.


## 23వ న కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 22** :అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోఈనెల 23వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

## పేద ప్రజల ఆరోగ్యమే ఆలయ సంఘం లక్ష్యం.. క్యాంపు చైర్మన్ డివి. వెంకటేశు (చిట్టి)




**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 22:** పేద ప్రజల ఆరోగ్యమే ఆలయ సంఘం లక్ష్యము అని క్యాంపు చైర్మన్ డివి. వెంకటేశులు (చిట్టి) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణములో శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 112వ ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు చైర్మన్ డివి వెంకటేశులు (చిట్టి), దేవాలయ అధ్యక్షులు బంధనాదం రమణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజల కోసం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో వృద్ధులకు, దివ్యాంగులకు, చిన్నపిల్లలకు ప్రత్యేకంగా వైద్య చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బంధనాథం నారాయణస్వామి జ్ఞాపకార్థం ధర్మపత్ని బంధనాతం లక్ష్మీదేవమ్మ వారి కుమారులు బంధనాదం వెంకటరమణ అండ్ బ్రదర్స్ నిర్వహించడం పట్ల (ఆలయ అధ్యక్షుడు) ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ శిబిరంలో డాక్టర్ వివేక్ కుల్లాయప్ప -దంత వైద్యులు, డాక్టర్ జై దీప్ నేత గ్యాస్ట్రో అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్- హైదరాబాద్, డాక్టర్ పి. సతీష్ కుమార్- ఎముకల వైద్య నిపుణులు, డాక్టర్ ఎస్. విటల్- దంత వైద్యులు, డాక్టర్ ప్రణయ్- చెస్ట్ నిపుణులు, డాక్టర్ వినయ్ లు రోగులకు వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. 285 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడు మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. దాతల సహాయ సహకారములతోనే గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం మాకెంతో సంతృప్తిని, సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతినెల చివరి ఆదివారం ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి సిరివెన్నెల రాధాకృష్ణ , జి. ఆదినారాయణ,సహకార దర్శి బండి నాగరాజు, సభ్యులు మేకల శివయ్య, బండి ఆంజనేయులు, పెద్దకోట్ల విజయ్, పెద్ద కోట్ల భాస్కర్, బండి సాయి, బండి ఫణి ,బండి పవన్ ,సుశీలమ్మ, ఆలయ అభివృద్ధి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై చర్యలు తీసుకోవాలి.

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్.



**అంకుశం న్యూస్ విజయవాడ జూన్ 22:** కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం దాణాపురం సర్పంచ్ కుల, మతాల గురించి ప్రస్తావించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు.ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు జిల్లా, ఆదోని నియోజకవర్గం, దాణాపురం సభలో దళితుడైన కారణంగా సర్పంచ్ ను వేదిక మీదకు పిలవకుండా అవమానించిన ఘటన దుర్మార్గం. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఈ ఘటనపై క్షమాపణలు చెబుతూ కూడా సర్పంచ్ మతం గురించి ప్రస్తావించటం హేయతిహేయం. నాగరిక సమాజంలో బాధ్యతాయుత పదవిలో ఉండి కూడా కుల, మతాల ప్రస్తావన తెచ్చిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాం.

## టీటీడీ కి ఏసి బస్సు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల, 22:** ప్రఖ్యాత ఆటో మొబైల్ కంపెనీ, అశోక్ లేలాండ్ టిటిడికి ఒక 41-సీటర్ ఏసి బస్సును ఆదివారం నాడు విరాళంగా అందించింది. సుమారు రూ. 35 లక్షల విలువైన ఈ బస్సును అశోక్ లేలాండ్ M&HCV అధ్యక్షుడు శ్రీ సంజీవ్ కుమార్ శ్రీవారి ఆలయం ముందు టిటిడికి అందజేశారు. సాధారణంగా ప్రతి ఏడాది అశోక్ లేలాండ్ కంపెనీ వారు టిటిడి కి ఒక ఆటోమొబైల్ వాహనాన్ని విరాళంగా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, తిరుమల డిపో డిఐ వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న జరగనున్న విస్తృతస్థాయి సమావేశానికి తరలిరండి..

వైయస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగాటిపల్లి సురేష్ రెడ్డి. పిలుపు



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 22:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిలోని వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీందర్ రెడ్డి అధ్యక్షతన విస్తృత సాయి సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని ఆ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జిల్లా కార్యవర్గ సభ్యులు తరలి రావాలని వైఎస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగాటిపల్లి సురేష్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ లో ఫారం పండులో నిర్మాణములో జరుగుతున్న అవినీతి, సర్పంచులకు కనీసం సమాచారం ఇవ్వకుండా రిజర్వేషన్ పాస్ చేయకుండా చేస్తున్న పనులు గూర్చి, పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ఆందోళనకు సంబంధించిన కార్యక్రమములు చర్చించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇటీవల ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం కార్యక్రమంలో అర్హత ఉన్నప్పటికీ సర్పంచులకు ఎంపీటీసీలకు అర్హులుగా పేర్కొనడం అన్యాయమని వారు తెలిపారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి పంచాయతీ విభాగము ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) నిర్వహణ
జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూన్ 22** : శ్రీ సత్యసాయి జిల్లా లోని అన్ని నియోజకవర్గాలలో ప్రజలు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు లినమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కుట్ర రాజకీయాలకు
# కేరాఫ్ అనంత వెంకట్రామిరెడ్డి

మీరా పరిటాల కుటుంబం గురించి విమర్శించేది
గత ఐదేళ్లలో మీ అవినీతి గురించి కోడై కూస్తోంది
అనంత వెంకట్రామిరెడ్డిపై రాప్తాడు టీడీపీ నేతల ఫైర్
రప్పా రప్పా అంటూ ఇంకా ఎంత మందిని బలితీసుకుంటారు

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 22:** కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి అని రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలాంటి వారు కూడా పరిటాల కుటుంబం గురించి మాట్లాడటం సిగ్గుచేటంటూ విరుచుకుపడ్డారు. అనంతపురంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో జిల్లా డి.సి.ఎమ్.ఎస్ అధ్యక్షులు నెట్టెం వెంకటేష్, రాప్తాడు మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోయపాటి సుధాకర్, కనగానపల్లి మండల టీడీపీ కన్వీనర్ యాతం పోతలయ్య క్లస్టర్ ఇంచార్జీలు కృష్ణ, దామోదర్ తదితరులు మీడియా సమావేశం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి పబ్లిక్ గా మీడియా ముందు రప్పా రప్పా అంటూ నరుకుతారంటూ వ్యాఖ్యలు చేస్తే.. దాని మీద మా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడితే తప్పేందా అంటూ నిలదీశారు. గతంలో తన తాత, తండ్రి ఎంతో మందిని బలి తీసుకున్నారని.. ఆ రోజుల్లో పరిటాల రవిని కూడా హత్య చేయించింది వారు కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు అదే మార్గంలో జగన్ అధికారంలోకి వచ్చాక నరుకుతామంటే మేము చూస్తూ ఊరుకుంటామా అంటూ ఫైర్ అయ్యారు. మీ నాయకుడు చేసిన పనుల వలన గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు, నాయకులు రెచ్చిపోతారని.. దీని వలన ఘర్షణలు తలెత్తితే ఎవరు బాధ్యత తీసుకుంటారన్నారు. ఇప్పటికే మీ అరాచకాల వలన మా టీడీపీ కార్యకర్తలతో పాటు వైసీపీ నాయకులు కూడా చాలా పోగొట్టుకున్నారన్నారు. నాయకుడంటే తాను సంయమనంగా ఉంటూ.. క్యాడర్ ను క్రమశిక్షణగా నడిపించేవాడని.. ఇలా రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే వారు నాయకులు కాదన్నారు. అనంత వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి కుట్ర రాజకీయాలు చేస్తూ.. ఎంతో మందికి అన్యాయం చేశారన్నారు. ఆయన బాధితులు కాంగ్రెస్ తో పాటు వైకాపాలో కూడా ఎంతో మంది ఉన్నారన్నారు. మీరు చేసిన పనుల వలనే మీ పార్టీ నాయకులే గడిచిన ఎన్నికల్లో దారుణంగా ఓడించారన్నారు. ఏదో ఉనికి కోసం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకుని.. నేను ఉన్నానని చెప్పుకునేందుకు ముఖ్యమంత్రి, పరిటాల కుటుంబం గురించి మాట్లాడుతున్నారన్నారు. జిల్లాలో ఎంతో మంది మీ సొంత పార్టీ నాయకులకే మీరు నచ్చడం లేదని.. ముందు వాటి గురించి చూసుకోవాలన్నారు. గత ఐదేళ్లలో రోడ్లు, బ్రిడ్జిల పేరుతో భారీగా అవినీతి చేసింది నగర ప్రజలు మర్చిపోలేదన్నారు. నేనేదో నిజాయతీపరున్ని, గొడవలకు దూరంగా ఉంటామని చెప్పుకునే మీరు.. రప్పా రప్పా వ్యాఖ్యలను ఎలా సమర్థిస్తారన్నారు. పరిటాల కుటుంబం మొదటి నుంచి అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడుతోందని.. ఇలాంటి కుటుంబం గురించి మీరు మాట్లాడితే జనం కూడా హర్షించరన్నారు. మరోసారి పరిటాల కుటుంబం గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని టీడీపీ నాయకులు హెచ్చరించారు....



## ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఏపీవీబీఎస్ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా బోయ క్రాంతి నాయుడు ఎన్నిక

ఏపీవీబీఎస్ నూతన అధ్యక్షుడుగా బోయ క్రాంతి నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్న కోర్ కమిటీ
కర్నూలు వేదికగా లక్ష మందితో వాల్మీకి బోయల సింహగర్జన




**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 22:** ఆదివారం నాడు విజయవాడలోని మహర్షి వాల్మీకి భవనం నందు జరిగిన రాష్ట స్థాయి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా బోయ క్రాంతి నాయుడు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అదే విధంగా రాష్ట్ర యూత్ వింగ్ కార్యదర్శిగా చింతకాయల నరేష్ ను,ప్రకాశం జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి గా నవీన్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండీ అధికసంఖ్యలో వాల్మీకులు పాల్గొని ఎస్టీ హెూదా పై భవిష్యత్ కార్యాచరణను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి నాయుడు మాట్లాడుతూ త్వరలోనే కర్నూలు వేదికగా వాల్మీకి సింహ గర్జన, లక్ష మంది తో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీవీబీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవ, అనంతపురం జిల్లా అధ్యక్షులు మాధవయ్య, సత్యసాయి జిల్లా అధ్యక్షులు రమేష్,కర్నూలు జిల్లా అధ్యక్షులు అర్జున్,ఉమ్మడి అనంతపురం జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు క్రాంతి కుమార్, ఆదోని అధ్యక్షులు వీరేశ్ మరియు రాష్ట్ర నలమూలల నుండి వాల్మీకి నాయకులు పాల్గొనడం జరిగింది.

## రాయవరం మండల అధ్యక్షుడును పరామర్శించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 22:** పితృ వియోగంతో భాదపడుతున్న రాయవరం మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి మాధవరావును ఆదివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాయవరం, కపిలేశ్వరపురం మండలాలలో, మండపేట పట్టణంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 21వ వార్డులో మద్దాల సూర్యమణి, అంగర లో బండారు వెంకటలక్ష్మి, వల్లూరులో వల్లూరి జయబాబు, సుభద్రాపురంలో వల్లూరి సుబ్బమ్మ కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట వి.సాయికుమార్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాల దొర, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పుత్సల శ్రీను, 21వ వార్డు కౌన్సిలర్ చింతలపూడి దుర్గ, చింతలపూడి సత్తిబాబు, చింతలపూడి తరుణ్ కుమార్, చెల్లూరు గ్రామశాఖ అధ్యక్షులు చుండ్రు రాజు, పసల విధ్యాదర్, చిరట్ల వేణుగోపాల కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, నాయుడు సాంబశివరావు, షేక్ కరీం, త్రిపురశెట్టి నాని, చోడె సుబ్రహ్మణ్యం, వడ్డి కాసులు, కట్టా నాగేంద్ర, ముత్యాల శ్రీధర్, వేగుళ్ళ వీరవెంకట ప్రసాద్, ముత్యాల కృష్ణమూర్తి, చుండ్రు గణేష్, చుండ్రు రామకృష్ణ చౌదరి, వల్లూరి కాశి, ఎం.తాతాజి, తదితర్లు పాల్గొన్నారు.

## మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ
# చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి సుభాష్





కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు అందలం
కష్టించి పని చేసే నాయకులకు తగిన గుర్తింపు

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 22:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బీసీలకు పెద్దపీట వేసి, వారికి రాజ్యాధికారం దక్కేలా కృషి చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఇరిగేషన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ.. రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన పదవులు బీసీలకు కల్పించామన్నారు. గత వైసిపి పాలనలో రిజర్వేషన్ల కోత పెట్టి బీసీలకు రాజ్యాధికారం తగ్గకుండా అడ్డు తగిలారన్నారు. బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో 42,456 కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇచ్చి గౌరవించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే మండపేట మార్కెట్ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణకు అవకాశం దక్కిందని అన్నారు. తొలుత ఓపెన్ టాప్ వాహనంలో మంత్రి సుభాష్ తో పాటు నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ తదితరులు ప్రజలకు అభి వాదం చేస్తూ ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుల జోగేశ్వరరావు, జనసేన ఇన్చార్జి, ఇరిగేషన్ బోర్డు కమిటీ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గూడల జయబాబు,మాజీ ఎమ్మెల్సీ వివివీ చౌదరి, వీర్రెడ్డి, పిల్లి సత్తిబాబు, చుండ్రు ప్రకాష్, మట్టా నాగబాబు, కూటమి నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కు, వైస్ చైర్మన్ బాపిరాజు కు, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలే నా బలం, వారి సమస్యలే నా బాధ్యత





మంత్రి సత్య కుమార్ యాదవ్.
ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సత్వర సహాయం.
అండర్-15 క్రికెట్ జట్టులో ఎంపికైన గోపి చందనకు అభినందన.

**అంకుశం న్యూస్ ధర్మవరం, జూన్ 22:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ పార్టీ కార్యాలయంలో సత్య స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలు, అభిప్రాయాలు, వినతులు మరియు అభ్యర్థనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కరించేందుకు సత్యకుమార్ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజా సంక్షేమం, పారదర్శకత మరియు ప్రతిస్పందనాత్మక పరిపాలన పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న తపన ఈ కార్యక్రమంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని ఓపికగా విన్న మంత్రి, ప్రజల గోళ్లను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే ధృఢనిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా రెండు కుటుంబాలకు రూ. 2,45,000/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఇది ఎంతగానో ఉపశమనం కలిగించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమానికి సిఎంఆర్ఎఫ్ ద్వారా అందిస్తున్న అండ ప్రభుత్వం తక్షణ స్పందనకు నిదర్శనం. ఇదే కార్యక్రమంలో, ధర్మవరం పట్టణానికి చెందిన జె. గోపి చందన రాయలసీమ జోన్ అండర్-15 క్రికెట్ జట్టుకు ఎంపికైన సందర్భంగా మంత్రి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె ప్రతిభ, కృషి, మరియు ఆటపట్ల ఉన్న నిబద్ధత ఈ విజయానికి దారి తీశాయని కొనియాడారు. క్రీడా రంగంలో యువత ఎదుగుదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. గోపి చందన భవిష్యత్ క్రీడా ప్రయాణానికి అవసరమైన సహాయాన్ని తక్షణమే అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మొత్తంగా రాష్ట్రంలో ప్రజలతో నేరుగా మాట్లాడే ఓ ప్రజా పాలనా దృక్పథానికి ప్రతిరూపంగా నిలిచింది. మంత్రి సత్య కుమార్ చురుకైన పాలన విధానం ప్రజలలో నమ్మకాన్ని కలిగించిందని హాజరైన వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్లను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 22:** యోగాంధ్ర విజయవంతం అయిన సందర్భంగా ఈ కార్యక్రమానికి కృషి చేసిన అందరినీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో అభినందించారు. గత మూడురోజుల నుండి అక్కడే ఉండి యోగాంధ్ర ఏర్పాట్లను పర్యవేక్షించిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును కూడా ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీదేవిపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 22:** అనపర్తి మండలం, అనపర్తి గ్రామం, ఎన్టీఆర్ కాలనీకి చెందిన మండ శ్రీదేవి షుగర్ వ్యాధి తీవ్రత పెరిగి కాలు తీసివేయటం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు మరియు శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు శ్రీదేవిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు మరియు స్థానిక వైసీపీ నాయకులు వారికి ధైర్యం చెప్పి, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు మరియు శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులతో పాటు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు మాదాబత్తుల శంకర్ బాబు, తేతల బుల్లి రెడ్డి, చింతా భాస్కర రామారావు, మల్లిడి గోపి, బండారు శ్రీను, కోటంశెట్టి వెంకటరమణ, మేడపాటి లక్ష్మి, ఇమ్మంది విజయ, వాసంశెట్టి పద్మావతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులుస్వకరణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 22:** అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురం బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతుల్లోమిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ వి నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెల24 వరకు దరఖాస్తు స్వీకారస్తారని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో ఏదైనా గురుకుల పాఠశాల లో సమర్పించవాచన్నారు 25న బాలుర కు లక్ష్మీ నరసాపురంగురుకుల పాఠశాలలో పరీక్ష నిర్వహించబడును..6 7 తరగతులకు ఉదయం 10గంటలనుండి11మధ్య, 8 9 తరగతి లకు మధ్యాహ్నం 2 గంటల నుండి పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అనపర్తి మండలం లక్ష్మీనరసాపురంలోని విద్యాలయంలో పరీక్ష జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు అర్హులన్నారు.